
నవభూమి
నల్లగొండ
అనుబంధం
15 నవంబర్,2024 శుక్రవారం పేజీలు:4
www.epaper.navabhoomi.in



## గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు

# పూర్తి చేయాలి



**భువనగిరి-నవభూమి:** టీజీపీఎసీ గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు సంబంధిత అ?ధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి సంబంధిత అధికారులకు ట్రైనింగ్ కమ్ కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. బయోమెట్రిక్ విధానంపై అధికారులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. నూరుశాతం బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ నెల 17న, 18న జరిగే గ్రూప్-3 పరీక్షలకు జిల్లాలో 3,240 పురుషులు, 2,803 మహిళలు మొత్తం 6043 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, వారి కోసం 15 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 15మంది చీఫ్ సూపరింటెండెంట్, 46 మంది బయోమెట్రిక్ అధికారులు, 17 మంది అబ్జర్వర్లు, ముగ్గురు జాయింట్ రూట్ అధికారులు, ఐదుగురు ఐదుగురు స్క్వాడ్, 15మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 65మంది ఐడెంటిఫికేషన్లతోపాటు 253మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష 17న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పేపర్-1, సాయంత్రం 3గంటల నుంచి 5.30గంటల వరకు పేపర్-2, 18న ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు పేపర్-3 ఉంటుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.30గంటల వరకు, మధ్యాహ్నం పరీక్షకు 1.30వరకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమన్నారు. టీజీపీఎసీ గ్రూప్-3 పరీక్షలు సజావుగా సాగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ సైదులు, జాయింట్ కస్టోడియల్ చీఫ్ సూపరిండెంట్లు పాల్గొన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు రాజాపేట: విధుల్లో ఉద్యోగులు నిర్లక్ష్యం వహించినా, సమయపాలన పాటించకపోయినా చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూను పాటిస్తున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.


## నేటి బాలలే రేపటి

# భావి భారత పౌరులు




## సీఎం రేవంత్‌రెడ్డిని దించే

# దమ్ముందా?



తుంగతు ర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**మోత్కూరు, -నవభూమి:** సీఎం రేవంత్‌రెడ్డిని, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని దించే దమ్ము ఎవరికి ఉందో చెప్పాలని తుంగతు ర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సవాల్ విసిరారు. బుధవారం మోత్కూరు రహదారి బంగ్లాలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 31మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.13.31లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి పదవులు ఊడతాయని కేటీఆర్ వ్యాఖ్యానించడాన్ని ప్రస్తావిస్తూ ఆ దమ్ము ఎవరికి ఉందో చెప్పాలన్నారు. సీఎం, రెవెన్యూ మంత్రులను కదిలించగలరా? అని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేసీఆర్, కేటీఆర్, హరీశరావు, కవిత ఆస్తులు ఎన్నో, నేడు వారి ఆస్తులు ఎంత పెరిగాయో, అవి ఎలా వచ్చాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో గుర్రం కవితలక్ష్మీనర్సింహారెడ్డి, పేలపూడి వెంకటేశ్వర్లు, రామచంద్రు, అవిశెట్టి అవిలిమల్లు, బాలరాజు పాల్గొన్నారు.



## నెహ్రూకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేత మహబూబ్ అలీ



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:-** మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో గురువారం మాజీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ 135వ శత జయంతి సందర్భంగా నెహ్రు చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహబూబ్ అలీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారని, ఆయన చేసిన సేవలు మరవ రానివని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉబ్బపల్లి సత్యం, నిస్సార్ అహ్మద్, వాలెంటైన్ పాల్గొన్నారు.

## మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు ఆవిష్కరణ



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:-** నల్గొండ జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనం 23న నల్లగొండలోని జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ జరుగుతుందని జిల్లాలోనూ మాలలంతా భారీ ఎత్తున తరలిరావాలని మిర్యాలగూడ పట్టణంలో కరపత్రాలు, వాల్ పోస్టర్లు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ తాళ్లపల్లి రవి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట వైస్ చైర్మన్ ముల్లగిరి కాంతయ్య, మాల ఉద్యోగస్తుల జిల్లా చైర్మన్ మాడుగుల శ్రీనివాస్, రాష్ట్ర వైస్ చైర్మన్ గాజుల పున్నమ్మ, సీనియర్ నాయకులు కోడిరెక్క శౌరి రాష్ట్ర కమిటీ మెంబర్ బొప్పని నగేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్, జిల్లా యూత్ అధ్యక్షులు ఎర్రమల దినేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ధనమ్మ, నియోజకవర్గ కో కన్వీనర్ ఏ. ఏడుకొండలు నాగటి గిరి, పగిడిపల్లి మట్టయ్య, శివనేని మట్టయ్య అవుట శ్రీను జయరాజు, మాల మహానాడు నాయకులు 23న సభను జయప్రదం చేయాలని కోరారు.

## ఎస్వీ మోడల్ స్కూల్‌లో బాలల దినోత్సవం

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:-**మిర్యాలగూడ పట్టణంలోని వాసవి నగర్ లోని ఎస్వి మోడల్ హై స్కూల్ లో కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ వేషధారణలతో వచ్చిన చిన్నారులను ఆశీర్వదించి బహుమతి ప్రధానం చేశారు. పిల్లలకు చాచా నెహ్రూ జన్మదిన వేడుకల గురించి తెలుపుతూ నేటి బాలలే రేపటి పౌరులనీ , దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని శ్యాంసుందర్ తెలిపారు. చాచా నెహ్రూపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రతి విద్యార్థి చాచా నెహ్రూ నియమాలు పాటించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్ష్మి ఇంచార్జ్ నాగలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



### నాణ్యత రహిత చేపపిల్లలు వదిలే

# కార్యక్రమం రద్దు

◆ మత్స్య శాఖాధికారులు, కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆగ్రహం





**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:-** అడవిదేవులపల్లి టేల్ పాండ్ రిజర్వాయర్ లో చేప పిల్లలు వదిలే కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కార్యక్రమం ప్రారంభించే సమయంలోచేప పిల్లలలో నాణ్యత లేదని గ్రహించి వెంటనే చేప పిల్లలు వదలకుండా నిలిపివేయాలని ఆదేశించారు.అనంతరం మత్స్య శాఖ అధికారులు, కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ చేప పిల్లలలో నాణ్యత లేదని అలాగే చిన్న పిల్లలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం మత్స్య కారులకు అండగా ఉండేందుకు చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మీరు ఇలా నాణ్యత లేని చేపలను విడుదల చేయడం వలన ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు.ఇది రైతు ప్రభుత్వం , అధికారులు ఇలా నిర్లక్ష్యం చేసి రైతులకు నష్టం జరిగేలా చేయకూడదని అన్నారు.తక్షణమే చేప పిల్లలు అన్నిటినీ రిటన్ చేసి నాణ్యమైన చేప పిల్లలు తెప్పించి మరో రోజు కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకుడు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు





**తిరుమలగిరి, నవభూమి, నవంబర్ 14,** సూర్యాపేట జిల్లా: భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ తిరుమలగిరి మాజీ అధ్యక్షులు జలగం రాంచందర్ గౌడ్ కుమార్తె పంజాల మౌనిక పుట్టినరోజు సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బి.సి.కాలనీ తిరుమలగిరి విద్యార్థినీ విద్యార్థులకు శ్రీ రాంచందర్ గౌడ్ వ్యాసరచన, వస్త్రాలంకరణ మరియు చదువులో ఉత్తమ ప్రతిభ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడంతోపాటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులందరికీ ఉచితంగా వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సల్ల వెంకటేశ్వర్లు రాంచందర్ గౌడ్ మరియు లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు నెహ్రూ గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఉత్తమ క్రమశిక్షణ కల్గిన భావి పౌరులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు యస్. సోమేశ్, కార్యదర్శి డి. గణేష్, ట్రెజరర్ డి.రమేష్, మాజీ అధ్యక్షులు యమ్. పద్మారెడ్డి మరియు సభ్యులు ఐతం శ్రీనివాస్, బి. సుందర్, గిరిగౌడ్, ఉపాధ్యాయులు శ్రీమతి గంగమ్మ అంగన్వాడీ టీచర్ శోభారాణి,పర్వీన్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బకాల్వాడ జడ్పిహెచ్ఎస్‌లో బాలల దినోత్సవం,నెహ్రూ జయంతి

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:-** మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బకాల్వాడ జడ్పిహెచ్ఎస్ లో వినూత్నంగా బాలల దినోత్సవం ప్రధా నోపాధ్యాయులు ఎ. కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. లీగల్ లిట్రసి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, నృత్యం, చిత్రకళ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మాధవి, రాజు, నల్ల మేకల వెంకయ్య, ఉదయ, పిడి సైదులు న్యాయ నిర్ణేతలుగా పనిచేసిన జియావుద్దీన్, అజ్మత్ ఖాన్ శేఖర్రెడ్డి, చంద్రయ్య విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించారు. వివిధ సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు.



## పేదల కోసం సిపిఐ పని చేస్తుంది


### సిపిఐ నేత బంటు




**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:–** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ పని చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల సమితి సభ్యుల నియోజకవర్గ స్థాయి సమావేశం బిల్లా కనకయ్య అధ్యక్షతన జరిగినది. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఐ డిసెంబర్ 26న 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ శతవార్షికోత్సవ సంబరాలు డిసెంబర్ 30న నల్లగొండ పట్టణంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రారంభిస్తారన్నారు. సిపిఐ సామాన్య పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తుందన్నారు. సిపిఐ దున్నేవానికి భూమి కావాలని నినాదంతో తెలంగాణలో 10 లక్షల ఎకరాలు పంచిన ఘన చరిత్ర సిపిఐకి ఉందని వారు అన్నారు దేశవ్యాప్తంగా భూ ఆక్రమణ ఉద్యమాలు సిపిఐ నాయకత్వం వహించిందన్నారు. సిపిఐ 100 సంవత్సరాల చరిత్రలో అనేక ప్రజా పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రజల అవసరాల కోసం వారి వెంట ఉంటూ పరిష్కారమే ధ్యేయంగా నేటి వరకు కొనసాగుతుందని వారన్నారు. సమావేశంలో మండలాల కార్యదర్శులు ఎండి.సయీద్, ధీరావత్ లింగ నాయక్, జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న మహిళా సమాఖ్య నాయకులు దాసర్ల దుర్గమ్మ ఎస్కే షమీం, ఎర్రబోతు పద్మ, ధీరావత్ శాంతమ్మ, శాఖ కార్యదర్శులు మామిడి మార్తమ్మ, లింగంపల్లి సైదమ్మ, దేవానంద్ పాల్గొన్నారు

## మాజీ ప్రధాని నెహ్రూకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:–**ఆడవిదేవుల పల్లి మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ నెహ్రూకు పిల్లలు అంటే చాలా ఇష్టమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులనే లక్ష్యంతో పిల్లల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారు. అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. నెహ్రూ జీవితం ఎంతో మందికి ఆదర్శం, వారి కుటుంబం అంతా ప్రజల కోసం, దేశం కోసం త్యాగం చేశారని అన్నారు. వారినీ ఆదర్శంగా తీసుకొని పిల్లలు అందరూ ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకుడు స్కైలాబ్ నాయక్, ఎంఈఓ వరలక్ష్మి, ప్రధాన ఉపాధ్యాయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..





## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం






**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:**ప్రధాని భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి పురస్కరించుకొని గురువారం స్థానిక జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు రోగులకు పండ్లపంపిణి చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునిర్ అహ్మద్ షరిఫ్ మాట్లాడుతూ పిల్లలంటే నెహ్రూకు ఎంతో ఇష్టం ఏ కల్మషం లేని పిల్లల చిరునవ్వు కంటే విలువైనది ఏది లేదని అన్నారు.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యాదగిరి, షాహిర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, నాగరాజు, చైతన్య, అఖిల, సన, మేఘన, జరినా, ఫెరోజా,సునీత, శైలజ, చరణ్, రఫీ, సీతారాం నాయక్, సొహెల్, పాపయ్య, అమీర్అలి పాల్గొన్నారు

## ఘనంగా సహకార వారోత్సవాలు

### సహకార సంఘాల బలోపేతం కోసం సభ్యులంతా కృషి చేయాలి: అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

### సహకార జెండాను ఆవిష్కరించిన పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

**భూదాన్పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 14** పురపాలక కేంద్రంలో గురువారం పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ చైర్మన్ సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారానే గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక పరిపుష్టి కలుగుతుందని ఆయన తెలిపారు. దానికి అనుగుణంగా రైతులు, వృత్తిదారులు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు బలోపేతమైతాయని ఇదే దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, ఏలే హరి శంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, మక్తాల నరసింహ, బిట్టు భాస్కర్, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, మేనేజర్లు రచ్చ శ్రీనివాస్, కడవేరు రాజు, కేతావత్ పార్థు నాయక్ , మోహన్ రావు , పాల్గొన్నారు.



## బాలలకు బహుమతులు అందజేసిన లయన్స్ వనిత డైమండ్



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:–** మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ పార్క్ స్కూల్లో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ప్రోత్సాహకంగా మిర్యాలగూడ పట్టణ లయన్స్ క్లబ్ వనిత డైమండ్ బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్. వనిత డైమండ్ క్లబ్ సభ్యులు ఉప్పల సేవిత, శ్రీనివాస్, సుజాత, మంగతాయారు, విజయ, మాధవి, స్వప్న, కోలా సైదులు, రామ్రెడ్డి, సింగు రాంబాబు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం

### నెహ్రూ వేషధారణలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 14** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెహ్రూ వేషధారణతో ఆకట్టుకున్నారు అనంతరం వ్యాసరచన వకృత్వ పోటీలలో బాలల దినోత్సవ గొప్పతనాన్ని పిల్లలు వివరించగా అనంతరం నిర్వహించిన ఫ్యాషన్ షో సాంస్కృతిక ఉత్సవాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి,ఉపాధ్యాయబృందం కళావతి, ఉమ, అర్చిత, కుసుమాంజలి, సంధ్యారాణి, వెన్నెల, స్పందన, భానుచంద్రిక, కీర్తన, ధనలక్ష్మి, స్వప్న, సంతోష, మేఘ మాల ,అనురాధ, పావని, అంజలి, దీపన మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## బంగారుగడ్డలో దీపోత్సవంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి నవంబర్ 14:–**మిర్యాలగూడ పట్టణంలోని 31వ వార్డ్ బంగారుగడ్డ లో గురువారం రాత్రి కార్తీక మాసం సందర్భంగా నిర్వహించారు. కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో సతీసమేతంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సతీమణి మాధవి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కౌన్సిలర్ సక్కుబాయి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## సర్వే సిబ్బందికి సమాచారం నమోదు చేయించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్




**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 13:–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుల సర్వేలో భాగంగా బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సర్వే బృందం వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంపూర్ణ సమాచారం అందించారు. ప్రజలు సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జెఎ.శంకర్, ఎన్యుమెరేటర్ పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలించిన డిప్యూటీ సీఎంఓ అధికారులు







**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుల సర్వేలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్ర పరిశీలకులు పర్యవేక్షణ జరిపారు. పట్టణంలోని సీతారాంపురం, ముత్తిరెడ్డికుంటలలో సర్వేను డిప్యూటీ సిఎం కార్యాలయ అధికారి జె. రవిచంద్ర, నల్లగొండ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. కోటేశ్వరరావులు పరిశీలించారు. తప్పులు దొర్లకుండా చేయాలని కోరారు. పట్టణంలోని ప్రజలు సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎన్యుమెరేటర్లు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష తోటే బిఆర్ఎస్ నాయకులపై కేసులు: తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు



**పెన్‌పహాడ్ నవంబర్ 15 :(నవభూమి)** పెన్ పహాడ్ మండలంలోని ధూపాడు గ్రామంలో రాజకీయ కక్షతోటే బిఆర్ఎస్ నాయకుల పై కేసులు పెడుతున్నారని సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు అన్నారు రాజకీయంగా ఎదుర్కోలేక కక్ష సాధింపుకే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరును రిమాండ్ రిపోర్టులో చేర్చడంతో పాటు , బిఆర్ఎస్ నాయకులపై, రైతు నాయకుల పై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని తెలంగాణ వికాస సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బిట్టు నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులపై జరిగిన దాడులను ఖండిస్తున్నామని దాడులు చేసిన వారిని సాక్షాల ఆధారంగా శిక్షించాలని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దాడికి సంబంధం లేని నాయకులపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూడడం సమంజసం కాదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నింటిని ప్రజలు చూస్తున్నారని రానున్న రోజులలో కాంగ్రెస్కు వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అనవసర విషయాలపై రాద్ధాంతం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఇలాంటి వాటిని ఎప్పటికైనా క్షమించరని అన్నారు. కక్ష సాధింపుతో అరెస్టులకు పాల్పడితే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.. గత ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఎప్పుడు పాల్పడలేదని న్యాయబద్ధంగా వ్యవహరించి అనేక సమస్యలకు పరిష్కారం చూపిందని గుర్తు చేశారు..

## జప్తివీరప్పగూడెం జడ్పిహెచ్ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:–** మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం జడ్పి ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి శిరీష మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు ఏ బాధ్యతలు అయితే నిర్వహించారో ఆ బాధ్యతలు భవిష్యత్తులో నిర్వహించే విధంగా కృషి చేయాలన్నారు. కష్టపడినప్పుడు ఫలితం ఖచ్చితంగా వస్తుందని ఫలితాలను అనుభవించడం కోసం ప్రయత్నం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా సాత్విక్, విద్యాశాఖ మంత్రిగా సంతోష్ , కలెక్టర్ గా శ్రీరాం, డీఈఓగా సంతోష్, ఎంఈఓగా పృథ్వీ, కొంతమంది ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వివిధ హోదాలు నిర్వహించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై.దామోదరరెడ్డి, పి.జగదీశ్వరరెడ్డి, వి.మాధవి, టి శ్రీనివాసరెడ్డి, డి.జలరాం, చంద్రకళ, సీతారాములు, రవి పాల్గొన్నారు.

## దూపహాడ్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**పెన్‌పహాడ్ నవంబర్ 14(నవభూమి)** మండల పరిధిలోని ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇటిక నగేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి మేధావులని మంచి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు నెహ్రు చేసినటువంటి సేవ భారతదేశానికి ఎంతో విలువైనది అని అన్నారు. మొదటి ప్రధానిగా భారత దేశ అభివృద్ధికి ఎంతో పాటుపడిందని కొనియాడారు. పిల్లలను ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పారు. ప్రతి పిల్లవాడు నెహ్రూని ఆదర్శంగా తీసుకుని ఎదగాలని అన్నారు. అందరూ నెహ్రూ దారిలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజియా మేడం, అంగన్వాడీ టీచర్ నిమ్మల లీల, చెరుకుపల్లి ధనలక్ష్మి, కోయ పెద్ద పోలు సునీల్, నాగమణి, గోపగాని మనోజ్, విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ హైస్కూల్‌లో సుపరిపాలన దినోత్సవం




**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 14:–** మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి, బాల దినోత్సవ సందర్భంగా గురువారం భారత్ హై స్కూల్ లో ఘనంగా సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రపతిగా భానుశ్రీ, ఉపరాష్ట్రపతిగా మధిహా, ప్రధాని మంత్రిగా జోయా, సిఎంగా అస్మిత, డిన్ గా అస్కా, ప్రిన్సిపాల్ గా బుష్ర, కరెస్పాండెంట్ గా ఫైసల్ వ్యవహరించారు. ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తరగతి గదులకు వెళ్లి పాఠ్యాంశాలను బోధించి ప్రశంసలు అందుకున్నారు.కార్యక్రమంలో భారత్ హై స్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ ఖాన్, డిన్ చాందిని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నజీర్, సురేష్, షఫీ, లతీఫ్,హాజర్, సంధ్య, స్వర్ణలత, సుహాసిని, అరుణ, ఉమ, గౌసియా బేగం, ప్రియాంక, అయేషా బృందం పాల్గొని విజయవంతం చేశారు. ప్రతిభ చూపిన వారికి కరస్పాండెంట్ ఖాన్ బహుమతులు అందజేశారు.

## బిల్డింగ్‌పై నుండి పడి వలస కార్మికుడి మృతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి** నవంబర్ 14 బిల్డింగ్ పనులు చేస్తుండగా కర్రల మీద నుండి పడి వలస కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జూలూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన కోతులారం శ్రీశైలం నూతన ఇల్లు నిర్మిస్తుండగా బీబీనగర్ కు చెందిన శ్రీనివాస్ మేస్త్రి నియమించుకొని ఇల్లు పూర్తి చేసుకుంటున్నాడు . ఈ ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నరసాపురం నుండి వలస వచ్చిన కార్మికుడిగా గత ఆర్యలుగా బీబీనగర్ లో ఉంటున్న క్రాంతి కుమార్ తాపీ మేస్త్రిగా పనిచేసేవాడు. గురువారం ఉదయం ఎనిమిది గంటలకి పని కోసం వచ్చిన గుంజి క్రాంతి 29 కి బిల్డింగ్ రీలింగ్ కోసం ప్లాస్టిక్ పని చేయడం కోసం ఏర్పాటు చేసుకున్న గోవా తాళ్లను ఎక్కి పనిచేస్తుండగా ఒక్కసారిగా జారి పడగా తలకు తీవ్ర గాయం కావడంతో క్రాంతి అక్కడక్కడే మృతి చెందాడు . చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై భాస్కర్ రెడ్డి ఘటన స్థలానికి దానికి పంచనామాలు నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. తల్లి శివకుమారీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. భర్త కొంతకాలం క్రితం చనిపోగా ఈయనకు ఇద్దరు కుమారులు ఉండగా పెద్దవాడు క్రాంతి అని తెలిపారు.

